రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు చెట్లను పెంచుతూ జనవ నరులను సంరక్షించాలని జెఎన్‌టియూహెచ్ మాజీ డైరక్టర్ బి.వెంకటేశ్వరరావు అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో బుధవారం జరిగిన ఎర్త్‌డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా భారత సస్టైనబుల్ క్యాంపస్ మిషన్ 2026లలో భాగంగా భారత్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ కింద రీసెర్చ్ హైట్స్‌పొండేషన్ ఆధ్వర్యంలో ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రెయినింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సహకారంతో సస్టైనబిలిటీపై అవగాహన సదస్సు నిర్వహించారు. జెఎన్‌టియు మాజీ డైరక్టర్ వెంకటేశ్వరరావు, కేపీఆర్‌ఐటీ డైరక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్‌ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనాథ్ కాశ్యప్ పాల్గొని మాట్లాడారు. సదస్సులో 'నీరు-పర్యావరణ' అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, వ్యర్థ నిర్వహణ, పచ్చని ఆవరణలు, వాతావరణ బాధ్యత వంటి అంశాలపై అధ్యాపకులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణానికి అనుకూలమైన అలవాట్లు, బాధ్యతాయుత పౌరసత్వాన్ని ప్రోత్సహించారు. వికసిత్‌భారత్ దిశగా సాగుతూ యునైటెడ్ నేషనల్ సస్టైనబుల్ డబలప్‌మెంట్ గోల్స్ లక్ష్యాలకు అనుగుణంగా కానసాగుతుందని, స్థిరమైన అభివృద్ధి, విద్యార్థుల భాగస్వామ్యం, సామాజిక బాధ్యత పట్ల



జెఎన్‌టియు మాజీ డైరక్టర్ వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం

తన నిబద్ధతను మరింతగా పెంచుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈసందర్భంగా జెఎన్‌టియు మాజీ డైరక్టర్ వెంకటేశ్వరరావును నిర్వహకులు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమాన్ని సిఎస్ఇ-ఐఐసి కన్వీనర్ డాక్టర్ కె.వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రఘురాంరెడ్డిలు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

బస్సులు లేక..గమ్యస్థానం చేరే మార్గం కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

రూ.30 లక్షలు గండి

♦ఆర్టీసీ కార్మికుల సమ్మెతో వికారాబాద్ జిల్లాలో కదలని బస్సులు ♦తాండూరు నుంచి రోడ్డెక్కిన ఒకే ఒక్క మహాలక్ష్మి సర్వీసు ♦బస్సులు లేక ప్రయాణికులకు అగచాట్లు ♦ఆర్టీసీకి భారీగా తగ్గిన ఆదాయం

నినాదాలు చేస్తున్న కార్మిక నేతలు, తాండూరులో బయటకు రాని బస్సులు

కార్మికులతో మాట్లాడుతున్న పోలీసులు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ కార్మికులు తలపెట్టిన సమ్మె బుధవారం విజయవంతమైంది. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ వెంటనే ప్రారంభించాలనే ప్రధాన డిమాండ్‌తో పాటు కీలకమైన పలు అంశాలపై కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే. రంగారెడ్డి రీజియన్ పరిధిలో ఉదయం నుంచి చాలావరకు ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమైనాయి. అయితే, వికారాబాద్ జిల్లాలో ఉన్న మూడు డిపోలలో సమ్మె సక్సెస్ కావడం గమనార్హం. కార్మికుల సమ్మెకు పలు ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతు పలికాయి. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్, 2025 వేతన సవరణ అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. మహాలక్ష్మీ పథకం కింద ప్రభుత్వం నుంచి ప్రతినెలా 400 కోట్ల రూపాయలను ఆర్టీసికి చెల్లించాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, బెడ్ వింనర్ పోస్టులను పర్మనెంట్ ఉద్యోగాల కింద భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తవేసి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేశారు. తమ ఉద్యోగులపై పనిభారం తగ్గించి సిబ్బందికి కేఎంపీఎల్, ఈపీకే వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు పలు డిమాండ్లు వ్యక్తం చేస్తూ సమ్మె చేపట్టారు. ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా తాండూరులో టీజేఎస్ ఇన్చార్జ్ సాంబూరు సోమశేఖర్, సీపీఎం జిల్లా నేత శ్రీనివాస్ తదితరులు సమ్మెలో పాల్గొన్నారు. బీజేపీ నేతలు కూడా సంఘీభావం తెలిపారు. వికారాబాద్, పరిగిలో పలు సంఘాలు సంఘీభావం తెలిపాయి. ఇలా ఉండగా సమ్మె కారణంగా ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమైనాయి. తాండూరు, వికారాబాద్, పరిగి డిపోల నుంచి ప్రతి రోజూ రూ.30 లక్షల వరకు రాబడి సమకూరుతుంది. సమ్మె కారణంగా 95 శాతం రాబడికి గండిపడింది. తాండూరు డిపో నుంచి మహాలక్ష్మి బోర్డుతో మహబూబ్‌నగర్‌కు ఒక సర్వీసును నడిపించారు. బస్సులు లేక చాలామంది ప్రయాణికులు ఇబ్బందులకు గురైనారు. రైళ్లను, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. వేసవి కారణంగా మహిళలు, చిన్నారులు, వృద్దులు తీవ్ర అసౌకర్యానికి గురైనారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా ఆదేశాల మేరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

షాద్‌నగర్ టు హైదరాబాద్ రూ.150

ఆర్టీసీ సమ్మెతో నిలిచిపోయిన బస్సు సర్వీసులు

అదును చూసి అడ్డగోలుగా చార్జీలు పెంచేసిన ప్రైవేటు వాహనాల యాజమానులు

శంషాబాద్, ఆరాంఘర్ వరకూ రూ. 100

పది కి.మీ ప్రయాణానికి రూ.50

ఉచిత ప్రయాణంతో నెలకు రూ.3 వేలు ఆదా అయ్యేది

మహిళా కార్మికుల ఆవేదన

షాద్‌నగర్ డిపోలో నిలిచిపోయిన బస్సులు, ఆందోళన చేస్తున్న కార్మికులు

షాద్‌నగర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమ్మె సైరన్ మోగించడంతో సామాన్య ప్రయాణికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. బస్సు చక్రాలు ఆగిపోవడమే అదునుగా భావించిన ప్రైవేటు వాహనదారులు అడ్డగోలు వసూళ్లకు తెరలేపారు. పది కిలో మీటర్ల దూరానికి కూడా రూ. 50 వసూలు చేస్తూ ప్రయా ణికుల జేబులకు చిల్లు పెడుతున్నారు. హైదరాబాద్ వెళ్లా లంటే ప్రైవేటు వాహనాల్లో అక్షరాలా రూ. 150 చెల్లించాల్సి వస్తోంది. శంషాబాద్, ఆరాంఘర్ వంటి ప్రాం తాలకు వెళ్లే వారి వద్ద నుండి రూ. 100కు తక్కువ కాకుండా వసూలు చేస్తున్నారు. ఎక్కడికి వెళ్లాలన్నా కనీస చార్జీ రూ. 50గా నిర్ణయించి ప్రైవేటు వాహనాల యజమానులు పబ్బం గడుపుకుంటున్నారు. దీంతో నిత్యం పనుల నిమిత్తం తిరిగే కార్మికులు, చిన్న వ్యాపారులు, విద్యార్థులు బెంబేలెత్తిపోతున్నారు.

మహిళల అవస్థలు వర్ణనాతీతం

మహాలక్షి ్మ పథకం ద్వారా నిన్నటి వరకు ఉచితంగా ప్రయాణించిన మహిళలు, నేడు రెట్టింపు డబ్బులు చెల్లించలేక ఉసూరుమంటున్నారు. ఉచిత సౌకర్యం వల్ల నెలకు రూ. 2 వేల నుండి 3 వేల వరకు ఆదా అయ్యేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని మహిళా కార్మికులు వాపోతున్నారు. షాద్‌నగర్ పారిశ్రామిక ప్రాంతం కావడంతో గ్రామాల నుండి వచ్చే మహిళా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఎక్కడివక్కడే నిలిచిపోయిన బస్సులు

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో ఆర్టీసీ డిపోలో బస్సులను పూర్తిగా నిలిపివేశారు. కార్మికులు సమస్యలను ముగించి డిపోలో తెల్లవారుజామునుండే బంద్ పాటించారు. ముందస్తు చర్యగా పోలీసులు డిపోలో మోహరించారు.

సమ్మెకు కార్మిక సంక్షేమం సంఘం సంఘీభావం

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కాలయా పన చేస్తూ తీరా సమ్మె కు వెళ్తాం అనే సరికి కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీ పేరుతో ఇంకా సమస్యను తీవ్రతరం చేస్తుందని, వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలియజేస్తున్నట్లు తెలిపారు.

గంటల తరబడి నిరీక్షణ

హకీంపేట్‌లో రోడ్డెక్కింది ఐదు బస్సులే
కార్మికుల నిరసనల హోరు
మండుటెండలో ప్రయాణికుల అవస్థలు

హకీంపేట్ ఆర్టీసి డిపో వద్ద కార్మికులకు మద్దతు పలికేందుకు వచ్చిన రాష్ట్ర బిజెపి నాయకురాలు ఎన్.హైమారెడ్డి, సమ్మె కారణంగా నిలిచిపోయిన బస్సులు

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో బుధవారం అర్ధరాత్రి నుంచే టీజీఎస్ ఆర్టీసీ కార్మికులు విధులను బహిష్కరించారు. షాద్‌నగర్, హకీం పేట్ డిపోల్లో బస్సులు పూర్తిగా నిలిచిపోయాయి. హకీం పేట్ డిపోలో 96 బస్సులు లోపలే ఉండిపోగా, కేవలం 5 ప్రైవేటు బస్సులను మాత్రమే అధికారులు నడిపిం చగలిగారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 32 హామీలను నెరవేర్చాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు కార్మిక సంక్షేమ సంఘం, బీజేపీ నాయకులు మద్దతు ప్రకటించారు. మహాలక్షి ్మ పథకం బకాయిలు రూ. 3000 కోట్లు వెంటనే చెల్లించి, కార్మికుల న్యాయ బద్ధమైన కోరికలు తీర్చాలని డిమాండ్ చేశారు.

సికింద్రాబాద్ రీజియన్ ఆర్టీసి జెఎసి చైర్మన్ గోపు శ్రీనివాస్, హకీంపేట్ డిపో జెఎసి నాయకుల ఆధ్వర్యంలో సమ్మెలో పలువురు ఉద్యోగులు, కార్మికులు పాల్గొంటూ ఆందోళన చేపట్టారు. హకీంపేట్ డిపో జెఎసి చైర్మన్ రాజేందర్, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, పలువురు ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వానికి నిరసనలు తెలియజేశారు. ఆర్టీసి కార్మికుల సమ్మెతో మేడ్చల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆర్టీసి డిపోల నుంచి బస్సులు అంటూ బయటకు వెళ్లకపోవటంతో ప్రజా రవాణ వ్యవస్థ (ఆర్టీసి) బస్సులు అంటూ లేక స్తంభించింది. రాజీవ్ రహదారిన ఆర్టీసి బస్సుల బంద్‌తో ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి నగరానికి రాకపోకలు బస్సులు అంటూ కనిపించకపోవటంతో ప్రజలు, ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ ప్రాంతాలకు కూడ ఆర్టీసి బస్సులు అంటూ లేకపోవటంతో ప్రైవేట్ వాహనాలు, ఆటోలు, క్యాబ్‌లను ఆశ్రయించారు.

కెరెల్లీ శివారులో టిప్పర్ బీభత్సం

తప్పిన పెను ప్రమాదం.. ఆర్టీవో అధికారుల నిరక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

ధారూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ధారూర్ మండల పరిధిలోని కెరెల్లీ గ్రామ శివారులో బుధవారం సుద్ద టిప్పర్ డ్రైవర్ల నిరక్ష ్యం మరో సారి బయటపడింది. అతివేగంతో దూసు కొచ్చిన ఒక సుద్ద టిప్పర్ అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న పెంట కుప్పల్లోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో ప్రజలెవరూ లేకపోవడంతో ఒక భారీ ప్రాణాపాయం తప్పింది.

లేదంటే పెను విషాదం చోటుచేసుకునేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఓవర్ లోడ్‌తో, మితిమీరిన వేగంతో ప్రయాణించే ఈ వాహనాల వల్ల తాము ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా సుద్ద టిప్పర్ల యాజమాన్యాలు లాభార్జనే ధ్యేయంగా నిబంధనలకు విరుద్ధంగా సామర్థ్యానికి మించి లోడ్ నింపుతున్నాయని, దీనివల్ల వాహనాలపై

నియంత్రణ కోల్పోయి ఇలాంటి ప్రమాదాలు జరుగు తున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం వేగమే కాకుండా, టిప్పర్ల నుండి ఎగిసిపడుతున్న సుద్ద పొడి ద్విచక్ర వాహనదారుల కళ్లలో పడి నిత్యం రహదారి ప్రమాదాలకు కారణ మవుతోందని వారు పేర్కొంటున్నారు. ఇన్ని సమస్యలు ఎదుర వుతు న్నా ఆర్టీవో అధికారులు మాత్రం కనీసం తనిఖీలు చేపట్టడం లేదని, వారి కళ్లముందే అక్రమంగా ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల పర్య వేక్షణ లోపం వల్లే టిప్పర్ డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి కెరెల్లీ గ్రామ శివారులో వాహనాల వేగాన్ని నియంత్రించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఓవర్ లోడ్‌తో నడిపే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇంద్రారెడ్డి అశయ సాధనకు నిరంతరం కృషి

చేవెళ్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రాంతం అభివృద్ధికి స్తర్గీయ ఇంద్రారెడ్డి చేసిన కృషి మరువలేనిదని, స్వర్గీయ ఇంద్రారెడ్డి అశయ సాధనకు తమ కుటుంబం నిరంతరం కృషి చేస్తుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితారెడ్డి వెల్లడించారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అయన విగ్రహానికి పూల మాలలు వెసిన ఘనంగా నివాళులర్పించార. అనంతరం కొకుంట్లలోని అయన సమాధి వద్ద పూలతో నివాళులర్పించారు. వివిధ ప్రాంతాల నుండి అభిమానులు తరలి వచ్చి అయనతో ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితారెడ్డి మాట్లాడుతూ ఇంద్రన్న అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు మరింత దగ్గరగా పాలనను సాగిస్తామన్నారు. చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి శాయశక్తుల పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రన వారుసులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ క్రిష్ణారెడ్డి, చేవెళ్ల ఇంచార్జి దేశమోళ్ల అంజనేయులు, మాదవరెడ్డి, గోనే కురుణాకర్‌రెడ్డి, జూకన్నగారి జైపాల్‌రెడ్డి, ఎన్ను జంగారెడ్డి, గుడిపల్లి శేఖర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు మిట్ట వెంకట్‌రంగారెడ్డి, దూత మల్లేష్, చందు,నత్తి క్రిష్ణారెడ్డి, కనకమామిడి మల్లారెడ్డి, పెంజర్ల అనంత్‌రెడ్డి,దూత మల్లేష్,చందు,తలారి యాదయ్య, రామాగౌడ్,తలారం సర్పంచ్ శేఖర్, మాజీ సర్పంచ్ సురేందం,చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్‌లు మండళి కళ్యాణి యాదగిరి, బండారి శైలజా ఆగిరెడి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ పాండు, చేవెళ్ళ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల మున్సిపల్ కాంగ్రేస్ పార్టీ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, ముడిమ్యాల సహకారం సంఘం అద్యక్షుడు ప్రతాప్‌రెడ్డి,చేవెళ్ల సహకారం సంఘం మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచులు, పడాల ప్రభాకర్,మజీ జడ్‌పిటిసి మంగళి బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు సబితారెడ్డి కాలే యాదయ్య

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

వలస కూలీ బతుకు విషాదం

విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్లను తొలగించే పనుల్లో అపశృతి - చెట్టుమీద నుంచి కింద పడిన కార్మికుడు - తీవ్రగాయాలతో అపస్మారకస్థితి - కనీస జాగ్రత్తలు పాటించనందుకే ప్రమాదం - సిఐటియూ నాయకులు మండిపాటు

ప్రమాదంలో గాయపడ్డ లక్ష్మ ణ్, విద్యుత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సిపిఎం, గిరిజన సంఘం నాయకులు

షాద్‌నగర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : షాద్ నగర్ పట్టణంలో చెట్లు నరికేందుకు కూలి పనులకు వెళ్లిన ఒక కార్మికుడు తీవ్ర గాయాలపాలై మతిస్థిమితం కోల్పోయిన పరిస్థితి నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నందనవనం నివాసి అయిన రాత్లావత్ లక్ష్మ ణ్ (45), ఉపాధి నిమిత్తం షాద్‌నగర్ పట్టణానికి వలస వచ్చారు. ఈ నెల 8వ తేదీన ఫరూక్ నగర్ మండల ఏఈ షణ్ముఖ్ రెడ్డి, కాంట్రాక్టర్ బబుల్ రెడ్డి ఆధ్వర్యంలో వెలిజర్ల గ్రామంలో విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్లను తొలగించే పనికి వెళ్లారు. ఆ సమయంలో చెట్టు సైనుండి ప్రమాదవశాత్తు కింద పడటంతో ఆయన తలకు బలమైన గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మ ణ్, గాయం తీవ్రత వల్ల ఎవరినీ గుర్తుపట్టలేని స్థితిలో మతిస్థిమితం కోల్పోయారు. ఈ ఘటనపై ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మా నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ నాయకులు బాధితుడి కుటుంబంతో కలిసి షాద్‌నగర్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్మికులకు ఎలాంటి రక్షణ పరికరాలు ఇవ్వకుండా, కనీస జాగ్రత్తలు పాటించకుండా పనులు చేయిస్తున్న కాంట్రాక్టర్ బబుల్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితుడి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, సదరు కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి కాంట్రాక్టును రద్దు చేయాలని వారు కోరారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించకపోతే సీఎండీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రూపూ సింగ్, మంగుతా నాయక్, హనుమంతు, బాలరాజు తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఫైరింగ్ చేస్తున్న జిల్లా ఎస్పీ

ఫైరింగ్‌లో గురి తప్పద్దు

ఎస్పీ స్నేహా మెహ్రా

ఆయుధ వినియోగంలో పోలీసులకు శిక్షణ

వికారాబాద్, ప్రభాతవార్త : ఫైరింగ్‌లో గురి తప్పకుండా కాల్చాలని జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా అన్నారు. వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్, వార్షిక మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కొత్రేపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా, పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఆయుధాల పనితీరును పరిశీలిస్తూ, వివిధ రకాల తుపాకులతో స్వయంగా ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలీసు సిబ్బందికి ఆయుధ వినియోగంలో ఖచ్చితత్వం, వేగం, సమన్వయం ఎంత ముఖ్యమో వివరించారు. ఫైరింగ్ సమయంలో అనుసరించాల్సిన భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో, ఒత్తిడిలో కూడా సమర్థవంతంగా స్పందించేందుకు ఇటువంటి శిక్షణలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

పోలీసు అధికారులు, సిబ్బంది వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆయుధాల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ప్రతి పోలీసు సిబ్బందికి అవసరమని పేర్కొన్నారు. ప్రజల భద్రతే పోలీసుల ముఖ్య లక్ష ్యం కావడంతో, ఎప్పటికప్పుడు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

పోలీసు విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ వీరేష్, ఆర్ఐ నాగరాజు, శ్రీశైలం, ఆర్ఎస్ఐలు, వివిధ యూనిట్లకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల తరహాలోనే

జీరో వడ్డీ రుణాలు ఇవ్వాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న తరహాలోనే, రైతు సంఘాలకు కూడా జీరో వడ్డీతో రుణాలు మంజూరు చేయాలని మేడ్చల్ జిల్లా రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షులు ముద్దం సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో జరిగిన జిల్లా రైతు సంఘాల సమాఖ్య సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 లక్షల లోపు రుణం తీసుకున్న పలువురు రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని, దీనిపై అధికారులు వెంటనే దృష్టి సారించాలని కోరారు. పొలాల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు, 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల రైతులు, కూలీలు ప్రమాదాలకు గురవుతున్నారని, వాటిని వెంటనే పొలాల పక్కకు మార్చాలని డిమాండ్ చేశారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో ఇచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సూచించారు. సాదాబైనామా దరఖాస్తుదారులకు, కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు అవకాశం కల్పించాలని కోరుతూ అదనపు కలెక్టర్‌కు విన్నవించాలని నిర్ణయించారు. ఎఫ్.పి.ఓ రైతులకు నాబార్డు ద్వారా గుర్తింపు కార్డులు ఇచ్చి, రుణాలు అందజేస్తూ సంఘాలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఉద్దెమర్రి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా వచ్చే కమిషన్ ఆ సంఘానికే చెందేలా చూడాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమస్యలను త్వరలోనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు వంగ పెంటారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు సంజీవరెడ్డి

కార్మికుల సమ్మెతో డిపోకే పరిమితమైన బస్సులు.

ఆర్టీసికి సమ్మె సెగ..!

తాండూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ఆర్టీసిలో సమ్మె సెగ రాజుకుంది. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ ఆర్టీసి కార్మికులు, సిబ్బంది విధులు బహిష్కరించి సమ్మెబాట పట్టారు. తాండూరులో మంగళవారం అర్ధరాత్రి నుండి కార్మికులు సమ్మె ప్రారంభం కావడంతో బస్సులన్ని డిపోకే పరిమిత మయ్యాయి. దీంతో రవాణా స్థంబించిపోయింది. మరోవైపు తాండూరు నుండి వివిద ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తాండూరు డిఎస్పీ పర్యవేక్షణలో పట్టణ, రూరల్ సీఐలు పరమేశ్వర్, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, వివిద మండలాల ఎస్ఐలు, సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

పరిగిలో ఆర్టీసీ సమ్మెకు మద్దతుగా బిఆర్ఎస్

పరిగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : పరిగి పట్టణంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్బంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీన ప్రక్రియ పూర్తి చేసి, రెండు పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు, సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి. కౌన్సిలర్లు భాస్కర్ యువకులు పాల్గొన్నారు .

ఆర్టిసి సమ్మెలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు

ప్రైవేటు సిబ్బందితో ఆర్టీసీ బస్సుల నిర్వహణ

ఇబ్రహీంపట్నం, ఎప్రిల్ 22, ప్రభాతవార్త: ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెతో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. తమ డిమాండ్ల సాధన కోసం కార్మికులు బుధవారం అర్ధరాత్రి నుండి విధులకు దూరంగా ఉండటంతో ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా ప్రైవేటు డ్రైవర్లు, అవుట్‌సోర్సింగ్ కండక్టర్ల సహాయంతో బస్సు లను నడుపు తోంది .తాజాగా దిల్‌సుఖ్ నగర్ డిపో నుంచి పలు ఆర్టీసీ సర్వీసులు ప్రైవేటు సిబ్బంది పర్యవేక్షణలో సురక్షితంగా ఇబ్రహీంపట్నం చేరుకున్నాయి. డిపోల వద్ద కార్మికులు ఆందోళనలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. మరోవైపు బస్సులు పూర్తిస్థాయిలో అందు బాటులో లేకపోవడంతో ప్రైవేటు వాహనాల్లో ప్రయాణికులు అధిక చార్జీలు చెల్లించాల్సి వస్తోంది. ఇంధన కొరత తలెత్తే అవకాశం ఉందన్న వార్తలతో పెట్రోల్ బంకుల వద్ద రద్దీ పెరిగింది. కార్మికులు సమ్మె విరమించే వరకు ప్రైవేటు సిబ్బందితోనే సేవలు కొనసాగిస్తామని అధికారులు వెల్లడించగా, డిమాండ్లు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేది లేదని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.

ఆర్టీసీ కార్మికుల పోరాటానికి సిపిఎం అండ

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఆర్టీసీ కార్మికుల న్యాయపోరాటానికి సీపీఐ(ఎం) పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల 32 డిమాండ్ల పరిష్కారానికి ఐఏఎస్ అధికారులతో వేసిన కమిటీ మళ్లీ గడువు కోరడం సమ్మెను నీరుగార్చే ప్రయత్నమేనని యాదయ్య విమర్శించారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

చేవెళ్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : జనావాసాలను లక్ష్యంగా చేసుకొని బంగారు ఆభరణాలతో పాటు సెల్ ఫోన్ లను చోరీ చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను చేవెళ్ల పోలీసులు బుధవారం అరెస్టు చేశారు పోలీసుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం దూసకల్ గ్రామానికి చెందిన రైతు గంటెల్లి వెంకటయ్య (60) ఈ నెల 17న తన ప్యాంట్ జేబులో సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు (సుమారు రూ. 8,40,000/ విలువ) తీసుకెళ్లారు. చెవెళ్ల బస్ స్టాండ్‌కు చేరుకుని షాద్‌నగర్‌కు వెళ్లే బస్సులో ఎక్కిన తర్వాత ఆ బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో, తెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయమై చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు దర్యాప్తులో ఈ నేరం అంతర్రాష్ట్ర దొంగల గ్యాంగ్ చేసినట్లు తెలిసింది. ఈ నెల 18న రాత్రి సమయంలో చెవెళ్ల పోలీసు క్రైమ్ టీమ్స్, పట్టుకోవడానికి ప్రయత్నించగా బేతంపల్లి మేరీ (22 సంవత్సరాలు), దేవరకొండ రేణుక (32 సంవత్సరాలు), పాలేరు సుష్మిత (21 సంవత్సరాలు), ఆకుల గంగయ్య (32 సంవత్సరాలు), ఇద్దరు జువెనైల్‌లు 7 కిలోమీటర్లు పారి పోగా వారిని ప్రతాపసింగారం(మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా) గ్రామస్తుల సహకారంతో పోలీసులు నిందితులను పట్టుకున్నట్లు వివరించారు. మొదటి నిందితులైన బేతంపల్లి రాజశేఖర్, ఎరుకల దేవరకొండ నాగేంద్ర, చందు, ఆకుల చరణ్ కుమార్, అనే నిందితులు అక్కడి నుండి పారిపోయారు. పోలీసులు సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు(అందులో 3 తులాల ఒక పుస్తెల తాడు, మ్యారేజ్ నెక్లెస్, 1 తులా చెవి బొమ్మలు (సుమారు), 1 తులా మెడ గొలుసు (సుమారు), రెండు ఉంగరాలు మరియు 61 మొబైల్ ఫోన్లు, 1 ట్యాబ్, 1 కే యూ వీ కారు (టీ ఎస్ 10 ఈ క్యూ 2462), 1 టీవీఎస్ జూపిటర్ (ఏపీ39హెచ్ జెడ్0486), 1 బుల్లెట్ మోటార్ సైకిల్ (టీజీ30బీ0301) లను స్వాధీనం చేసుకున్నారు.


పోలీసులు అదుపులో సెల్ ఫోన్లు

ఈ గ్యాంగ్ అంతర్రాష్ట్ర దొంగల గ్యాంగ్‌గా పనిచేస్తూ, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, సంతలు వంటి జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని బంగారం, నగదు, మొబైల్ ఫోన్ల దొంగతనాలు చేస్తూ ఉండేది. నేరాలు చేయడానికి జువెనైల్‌లను కూడా వినియోగిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ గ్యాంగ్ కర్ణాటకలోని చిత్రదుర్గ పోలీస్ స్టేషన్, బెంగళూరు, ఆర్పీఎస్ సికింద్రాబాద్ పరిధిలో కూడా నేరాలలో పాల్గొన్నట్లు గుర్తించబడిందన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం-150 సార్లు రక్తదానం చేసిన అంజిరెడ్డి

తలకొండపల్లి ఏప్రిల్22, ప్రభాత వార్త:

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమన్గల్ మెంబర్, రెగ్యులర్ రక్తదాత 149 సార్లు రక్తదానం చేసిన అంజిరెడ్డి ఈరోజు 150వ సారి రక్తదానం చేయడానికి సంకల్పించి, ఇచ్చిన పిలుపుమేరకు 150 మంది ఆరోగ్యవంతులైన నవ యువకులు ఈ మండుటెండల్లో రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, ప్రతి ఒక్క వ్యక్తి రక్తదానం చేయాలని, రక్తదానమే ప్రాణదానమని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. అంతకుముందు ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ రక్తం ఏ ఫ్యాక్టరీలోనూ ఇప్పటివరకు తయారు చేయలేదని కేవలం మనిషి మాత్రమే ఇంకో అవసరం ఉన్న మనిషికి ఇవ్వాల్సిందేనని కాబట్టి ఇలాంటి రక్తదాన శిబిరాలు విరివిగా నిర్వహించాలని 45 కిలోలు బరువున్న,18 ఏళ్ల దాటిన యువకులు ఎవరైనా రక్తాన్ని దానం చేయవచ్చుని, రక్తదానం పట్ల అపోహాలు తొలగించుకోవాలని, సూచించారు ఈరోజు 150 వ సారి రక్తదానం చేస్తున్న తమ మెంబర్ అంజిరెడ్డిని ఘనంగా సన్మానించి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పిన్ ని బహూకరించారు. అనంతరం చంద్రదన గ్రామములోఅదనంగా 5 ట్రాన్స్ఫార్మర్లు ప్రయాణించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గవర్నర్ చెన్న కిషన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ గట్ల కేశవ రెడ్డి, లింగారావు పల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి, అమంగల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ యాటగీత నరసింహ, మాజీ ప్రజాప్రతినిధులు జోగు రమేష్, శ్రీశైలం, రఘురాములు, డాక్టర్ దామోదర్ రెడ్డి, దోమ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కే రామ్ రెడ్డి, గుజ్జరి నరసింహ, టీచర్ జంగయ్య, జూలూరు రమేష్, ఎం చంద్రశేఖర్ , వెంకటేష్, రాజు బిచ్య నాయక్ , కుమార్ గౌడ్ తదితరులతోపాటు క్లబ్ పిఆర్ఓ ఎండి పాషా, తదితరులు పాల్గొన్నారు .

మొక్కలు నాటడం ప్రతి పౌరుడి బాధ్యత

- ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణతోనే మానవాళికి మనుగడ ఉంటుందని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక అన్నారు. బుధవారం కళాశాలలోని భౌతిక, జీవశాస్త్ర విభాగాలు, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ.. అడవుల నరికివేత వల్ల భూగోళం వేడెక్కుతోందని ఇది పర్యావరణ అసమతుల్యతకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు పండ్ల తోటలతో అలరారిన రంగారెడ్డి జిల్లా నేడు రియల్ ఎస్టేట్ వెంచర్ల కారణంగా పచ్చదనాన్ని కోల్పోతోందని వాపోయారు. మన శక్తి వనరులు-మన భూమి నినాదంతో ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనం తరం పర్యావరణాన్ని రక్షిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

పర్యావరణాన్ని రక్షిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు

నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాడాలి

షాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలు కొనసాగించాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డేను ఘనంగా నిర్వహించి, లేబర్ కోడుల రద్దు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. బుధవారం షాబాద్ కేంద్రంలో మే డే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులు కార్మిక వ్యతిరేకమని విమర్శించారు. రంగారెడ్డి జిల్లాలో లక్షలాది మంది కార్మికులు ఉన్నారని, వారి హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ ముందుండి పోరాడుతుందన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు కార్మికులపై పెత్తనం చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు.

మే డేను లేబర్ కోడుల రద్దు పోరాట కేంద్రంగా మార్చాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పాలమకుల శ్రీశైలం, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ పాలమాకు ఆనందం, ఏఐటీయూసీ మండల కన్వీనర్ నారాయణ, సహాయ కార్యదర్శి నర్సింలు, డీహెచ్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగయ్య, రఘురాం, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

మేడే వాల్ పోస్టర్ ను విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు

ఘనంగా మినర్వా హైస్కూల్ వార్షికోత్సవం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: నాణ్యమైన విద్యాభోధన ద్వారానే విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందని మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ డివిజన్ పటేల్‌నగర్‌లోని ఆర్యవైశ్య శ్రీవాసవీ కళ్యాణ మండపంలో జరిగిన మినర్వా హైస్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, పాఠశాల అభివృద్దే లక్ష్యంగా నిర్వహించిన వేడుకలో వజ్రేశ్‌యాదవ్‌తో పాటు గౌరవ అతిథిగా లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్‌రెడ్డి హజరై విద్యతోనే భవిష్యత్తు బలపడుతుందని పేర్కొన్నారు. ఈసందర్బంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

వివిధ అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. పాఠశాల డైరక్టర్ డాక్టర్ వేల్పుల రవికుమార్‌యాదవ్, ప్రిన్సిపాల్ వేల్పుల అనురాధయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్యక్రమంలో బోర్డ్‌ఆఫ్ డైరక్టర్లు సభ్యులు వేల్పుల సూర్యప్రకాష్‌యాదవ్, వేల్పుల చంద్రప్రకాష్‌యాదవ్‌లు వేడుక నిర్వహణలో కీలకపాత్ర పోషించారు. ఈకార్యక్రమంలో సినిమా, టీవీ కళాకారుడు సంజీవరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహ్మా, మాజీ కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, బర్ల శశికళ దేవేందర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సార శ్రీనివాస్‌గౌడ్, మేడిపల్లి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వేముల కేశవనాధంగౌడ్, టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బైకులు ఢీకొన్న ఘటనలో గాయపడిన బాధితులు.

బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

..షాబాద్ మండలంలో ఘటనలో ఒకరికి కాలు విరగగా

.. ఇద్దరికి తలకు గాయాలు

షాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకొని ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. షాబాద్ మండల పరిధిలోని షాబాద్-సంకేపల్లిగూడెం రోడ్డులో చేవెళ్ల వైపు నుండి షాబాద్‌కు వస్తున్న రెండు బైకులను రాంగ్ రూట్‌లో వచ్చిన మరో బైక్ ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో మూడు బైకులపై ఉన్న ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా, స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరికి తొడ ఎముక విరగగా, మరో ఇద్దరికి తలకు తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం. గాయపడిన వారు కేశగూడెం, ఎల్గొండగూడెం, కొందుర్గు గ్రామాలకు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌ను కలిసిన ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి ఏప్రిల్ 22,ప్రభాతవార్త; తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల వెంకటేష్ కలిశారు. మంగళవారం నాడు హైదరాబాదులో మంత్రి నివాసంలో కలిశారు. ఈ సందర్బంగా ఆయనకు బొకే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రాబోయే ది రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసానికి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసానికి గురిచేసిందని, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క ఆమెను అమలు చేయలేదని ప్రభుత్వంపై ప్రజలను చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీనీ ఓడించేందుకు కృషి చేయాలని సందర్భంగా ఆయన తెలిపారు.

మహాజనుల జాతర వాల్పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

షాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని బీజేవైఎం షాబాద్ మండల అధ్యక్షుడు దాదె మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా షాబాద్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో ఎంతోమంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. ఫీజులు చెల్లించలేక సర్టిఫికేట్లు పొందలేని పరిస్థితుల్లో విద్యార్థులు విద్యా కొనసాగింపులో వెనుకబడుతున్నారని, ఉద్యోగ అవకాశాలు కోల్పోయి కుటుంబాలకు భారంగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ వంటి నగరాల్లో కూడా ఫీజులు చెల్లించలేక కొందరు విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం తన నిర్లక్ష్య వైఖరిని విడిచిపెట్టి వెంటనే ఫీజు రీయంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

నాగర్‌కుంట ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి చర్యలు

గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య

పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు అమెజాన్ సంస్థ ప్రతినిధులకు వినతి పత్రం అందజేస్తున్న సర్పంచ్ పాలమాకుల మల్లయ్య, ఉప సర్పంచ్ బుగ్గ రాములు తదితరులు.

షాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : షాబాద్ మండల పరిధిలోని నాగర్‌కుంట ఎంపీయూపీఎస్ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి తమ వంతు సహకారం అందిస్తామని గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య తెలిపారు. బుధవారం పాఠశాలలో ఉప సర్పంచ్ బుగ్గ రాములు, పూర్వ విద్యార్థి జంగయ్య, అమెజాన్ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన విద్యార్థినీలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఖాతాలు ప్రారంభం కావడం ఆనందకరమన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జంగయ్య చొరవతో ఈ ఖాతాల ప్రక్రియ పూర్తి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అమెజాన్ సంస్థ ముందుకు రావడం హర్షణీయమని, గ్రామ ప్రజలు వారి సహకారాన్ని గుర్తుపెట్టుకుంటారని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు గోపాల్, విమల, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రిజ్వాన, గ్రామస్తులు సురేష్, అమెజాన్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని యాచకుడి మృతి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో గుర్తుతెలియని యాచకుడు మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో రైల్వేవంతెన పక్కన ఉన్న లాల్‌బహదూర్ స్మారక యువజన సంఘం వద్ద గుర్తుతెలియని వ్యక్తి స్పృహతప్పి పడిపోయి ఉన్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని అంబులెన్సులో గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ మృతిచెందాడని మృతుడు 55 సంవత్సరాలు కల్గి ఉంటాడని, యాచకునిలాగా ఉన్నాడని ఎవరికైనా వివరాలు తెలిస్తే ఘట్‌కేసర్ పోలీసులకు 8712662178, 871662184లకు సమాచారం ఇవ్వాలని ఘట్‌కేసర్ ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.

జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక నిలిపివేయాలని హైకోర్టు తీర్పుపై హర్షం

తలకొండపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై నియమించిన జస్టిస్ పిసిఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వటం పట్ల మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హర్షం వ్యక్తపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పటి ప్రభుత్వం నియమించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇచ్చిన నివేదికను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ బుధ వారం నాడు హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల ఉప్పల వెంకటేష్ హర్షం వ్యక్తపరిచారు. కమిషన్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింద ని ఆయన అన్నారు.

అప్పటి కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తే ప్రాజెక్టుపై కాంగ్రెస్ బిజెపి పార్టీలు అడ్డగోలు విమర్శలు చేస్తూ రాజకీయాల అభివృద్ధి పొందుతున్నారని ఆయన విమర్శించారు. కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు రెండు పార్టీలు ఏకమై కేసీఆర్ ను దెబ్బతీయాలని కుట్రపనిన వారి వారి ఆశలు నెరవేరలేదని ఆయన అన్నారు. న్యాయస్థానాలపై నమ్మకంతో కెసిఆర్ హరీష్ రావు పోరాడి చివరకు నిజమే గెలిచిందని ఆయన ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు . ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్షలు వేధింపులు మానుకొని , ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలు చేసి ప్రజల మందలను పొందాలని ఆయన సూచించారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రస్తుతం హామీల గురించి మరిచారని, కేవలం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులపై అదృష్టం భంగం కలిగించే పనులు మాత్రమే చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

ఇప్పటికైనా న్యాయస్థానాల తీర్పుతోనైనా కాంగ్రెస్ బిజెపి పార్టీల కు కనువిప్పు కలగాలని ఆయన సూచించారు

విద్యార్థులే గురువులైన వేళ

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం మండలంలోని ఎలిమినేడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం వేడుకగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా మారి పాఠశాల పాలనను నిర్వహించారు.

5వ తరగతి విద్యార్థిని ప్రణవి డీఈఓగా, కృష్ణరాజు కలెక్టర్‌గా, సుప్రీత్ రాజ్ ఎంఈఓగా, శివప్రసాద్ ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించారు. అలాగే పూజా పీఈటీగా, రక్షిత ఇంగ్లీష్, త్రిలోక్ గణితం బోధించే ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. మొత్తం 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి అందరినీ మెప్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మంద యాదమ్మ, వార్డు సభ్యులు విజేందర్, టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు నరసింహ, మాజీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కలుకుంట్ల శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సంతోషిణి, చందన పాల్గొన్నారు.

లింగరావుపల్లి లో మగ్గం వర్క్ నేర్చుకునే వారికి శిక్షణ

తలకొండపల్లి ,ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

తలకొండపల్లి మండల పరిధిలోని లింగారావు పల్లి గ్రామంలో మగ్గం వర్క్ నేర్చుకునే కార్మికులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామంలోని మగ్గం నేర్చుకునే వారందరికీ కోసం ఒక నెలరోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినందున శిక్షణ పొందే వారందరికీ మధ్యాహ్నం భోజనం మరి స్నాక్స్ తదితర సదుపాయాలు ఉచితంగా అందజేయనున్నట్లు ఆయన మరి స్నాక్స్ తదితర సదు పాయాలు ఉచితంగా అందజేయ నున్నట్లు ఆయన తెలిపారు యూని యన్ ఆర్ సిటీ ముచిం తల్ స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మగ్గం వర్క్ పై గ్రామస్తు లకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారని, ఈ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బూత్కూరు వెంకటరెడ్డి ఆ రెడ్డి వార్డు సభ్యులు బండగల జంగయ్య బొచ్చుపల్లి శేఖర్ టేకురు సుమన్ డైరెక్టర్ సురేంద్రబాబు ఏపిఎం రామస్వామి సి పి దీప శివ రామంజమ్మ సాత్విక మహిళలు ఉన్నారు.

మహిళలకు శిక్షణ వివరిస్తున్న

మంచినీటి పైపులైను మరమ్మత్తు పనులు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో మంచినీటి పైపులైన్‌కు మరమ్మత్తు పనులు చేపట్టారు. ఇళ్లకు సరఫరా అవుతున్న నల్లా నీటిలో డ్రైనేజీ నీరు వస్తుందని స్థానికులు మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్‌కు తెలియజేశారు. ఆయన గత 20 నుంచి వాటర్, డ్రైనేజీ కలిసి వస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో వారి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈమేరకు బుధవారం నీటి సరఫరా సిబ్బందితో పైపులైన్ మరమ్మత్తు పనులు చేయిస్తున్నారు.

చేవెళ్ల మహాజనుల జాతరను విజయవంతం చేయాలి

షాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ఈ నెల 30న చేవెళ్లలో నిర్వహించనున్న మహాజనుల జాతర కార్యక్రమాన్ని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా చైతన్య సమితి నాయకుడు రాపోలు నర్సింలు, 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి సభ్యుడు పోనమోని రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం షాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మహా జనుల జాతర వాల్పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాజనుల జాతర కార్యక్రమం ప్రజల్లో చైతన్యం పెంచేలా, సామాజిక న్యాయ సాధనకు దోహదపడేలా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు అశోక్, పెంటయ్య, నాయకులు జంగయ్య, నరేందర్, మల్లేష్, రాము, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్-బీబీనగర్ రైల్వేస్టేషన్ మధ్య కెఎం నెం.214/2022 డౌన్‌లైన్ పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని సమాచారం రావడంతో సికింద్రాబాద్ జీఆర్‌పి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బుధవారం ఉదయం 10:45 గంటల కంటే ముందు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ డిప్యూటీ ఎస్ఎస్ ద్వారా అందిన సమాచారంతో ఎస్‌హెచ్ఓ ఆదేశాల మేరకు రైల్వేహెడ్ కానిస్టేబుల్‌ను విచారణకు పంపించగా ఆయన వివరాలు సేకరించారు. మృతుడు 45 నుంచి 50 సంవత్సరాలు కల్గిన గుర్తుతెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు కింద పడి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు లేత నీలి రంగు చొక్కా, లుంగీ ధరించి ఉన్నాడని ఎత్తు 5.5 అడుగులు, చామనుచాయ కోలమొఖం, కడుపుపై పుట్టుమచ్చ ఉందని తెలిపారు. ఈమేరకు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించామని గుర్తు తెలిసిన వారు జీఆర్‌పి సెల్: 9440083160, 8712658581 లకు సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ దీపక్ తివారి

అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్, కలెక్టర్

దుద్యాల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేట్ నందు చేపడుతున్న వివిధ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం దుద్యాల్ మండలం హకీంపేట్‌లో చేపడుతున్న ఎడ్యుకేషన్ హబ్ లో ప్రతి ఒక సైట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, కళాశాల లు, ఫిజియోథెరఫీ, వెటర్నరీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం గా జరగాలని, నిర్మాణ పనులన్నియు నాణ్యతతో ఉండాలని, ప్రతి వారం నిర్ధారించిన లక్ష్యం మేరకు పనుల పురోగతి ఉండాలన్నారు. ప్రతి సైట్ కు సంబందించిన ప్లాన్ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

అనంతరం దుద్యాల్ మండలం ఎక్క చెరువు నందు సుమారు 20 లక్షల వ్యయంతో అంగన్వాడీ భవనాన్ని ప్రాంభించారు. కొడంగల్ శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణములో భాగంగా ఇండ్లు కోల్పో యిన వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చే లే అవుట్ ను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లు తొలగించారు, ఇంకా తొలగించాల్సిన ఇండ్లు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొడంగల్ కాడ కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఆర్అండ్ బి, పబ్లిక్ హెల్త్, టిడబ్ల్యుఐడిసి, విద్యుత్ శాఖ ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. కొడంగల్ అభివృద్ధి పనులలో పురోగతి ఉండాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటా చారి, గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ కిషన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నిర్మల, సర్పంచ్ హన్మ్యా నాయక్, ఎడ్యుకేషన్ హబ్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, నాయకులు అవుటి శేఖర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్స్ మరమ్మత్తుల కోసం రూ.1కోటి86లక్షల91వేల మంజూరు

..మేడ్చల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్‌కుమార్

మేడ్చల్ జిల్లా పరిధిలోని కాప్రాలో ఉన్న ఎస్సీ కళాశాల బాలికల వసతి గృహాన్ని సంక్షేమ వారోత్సవాల సందర్భంగా సందర్శించి భోజనం కోసం వాడుతున్న సరుకులను పరిశీలిస్తున్న మేడ్చల్ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి

జిల్లాలోని ఎస్సీ కళాశాల బాలికల హాస్టల్‌ను సందర్శించిన మేడ్చల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్‌కుమార్ దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని 8సంక్షేమ హాస్టల్స్ భవనాల మరమ్మత్తు పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 1కోటి86లక్షల91వేల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు మేడ్చల్ జిల్లా షెడ్యూల్డ్‌కులాల అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్‌కుమార్ తెలిపారు. బుధవారం ఈ విషయాన్ని 99రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారోత్సవాల సందర్భంగా ఆయన తెలియజేశారు. జిల్లాలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాలు శామీర్‌పేట, యాప్రాల్, ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహం బహదూర్‌పల్లి, ఘట్‌కేసర్, ప్రభుత్వ బాలికల వసతి గృహం దండిగల్, ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహం కాప్రా, ప్రభుత్వ బాలుర వసతి గృహం ఘట్‌కేసర్, మేడ్చల్‌లో ఆయా ప్రాంతాల్లో ఉన్న 8 సంక్షేమ హాస్టల్స్ భవనాల మరమ్మత్తు పనుల కోసం జిల్లా అధికారులు రోడ్లు, భవనాలు విభాగం ఎక్జిక్యూటీవ్ ఇంజనీర్‌కు ఆదేశాలను సమర్పించటం జరిగిందన్నారు. అయితే టెండర్స్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా మేడ్చల్ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. గత మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు ప్రభుత్వం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగానే సంక్షేమ వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలోని వివిధ సంక్షేమ వసతి గృహాలను (హాస్టల్స్) సందర్శించి వాటి పనితీరును, విద్యార్థుల ప్రగతిని, వారికి అందిస్తున్న భోజనం, సరుకుల నాణ్యత వంటి వాటిని పరిశీలించటం జరుగుతుందని ఆయన అన్నారు.

ఘనంగా మండల విద్యాధికారి ఉద్యోగ విరమణ

మండల విద్యాధికారి పదవీ విరమణ సన్మాన సభలో పాల్గొన్న స్పీకర్

హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

శంకర్‌పల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : శంకర్ పల్లి మండల విద్యాధికారి ఉద్యోగ విరమణ కార్యక్రమం బద్దం సురేందర్ రెడ్డి గార్డెన్ బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం. ప్రసాద్ కుమార్, స్థానిక శాసన సభ్యులు కాలే. యాదయ్య, జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు హాజరయ్యారు. శంకర్ పల్లి మండలంలో 2015 జులై10న జన్వాడ గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులుగా పదవీ బాధ్యతలు చేపట్టి, మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టి సుదీర్ఘంగా అధికార విధులు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని స్పీకర్ గడ్డం ప్రసాద్ కొనియాడారు. స్థానిక శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ మండల విద్యాధికారి అక్బర్ ఎస్ గి టి గా 1989 సెలెక్ట్ అయి నేటికీ 41 సంవత్సరాలు పూర్తి చేశారని కొనియాడారు. జిల్లా విద్యాధికారి శుశింద్ర రావు మాట్లాడుతూ అక్బర్ పదవి విరమణ తర్వాత తన శేష జీవితం సుఖంగాఆరోగ్యంగా ఉండాలని, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియచేశారు. మండల టి ఆర్ ఎస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్ పి పి చిన్న నర్సింలు, మాజీ సర్పంచ్ పొడుగు, శ్రీను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎమ్ఈఓలు బాలా నగర్ ఎమ్ఈఓ హరిశచ్చందర్ నాయక్, కొత్తూరు విద్యాధికారి వెంకట్ రెడ్డి, మాజీ మండల విద్యాధికారులు వెంకటయ్య, విజయ్ కుమార్, స్థానిక రావుల పల్లి కళాన్ గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు జయ సింహ రెడ్డి, అమ్దాపూర్ ప్రధాన ఉపాధ్యాయులు రేణుకా, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధాన ఉపాధ్యాయులు అరుణ్, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పోచన్న, టి పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, సి పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్. డి. తాహెర్ అలి, చేవెళ్ల పి ఆర్ టి యు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి దయానంద్, రాజా శేఖర్, శేరిలింగంపల్లి పి ఆర్ టి యు అధ్యక్షులు హన్మంత్, ఆపస్ మండల అధ్యక్షులు ఎమ్. శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీశైలం, అశ్రాఫ్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలలో పాల్గొన్న సభాపతి

మోమిన్‌పేట్, ఏప్రిల్ 22. ప్రభాతవార్త: మోమిన్‌పేట్ మండలంలోని మేకవనంపల్లి లోని న్యూ మెథడిస్ట్ చర్చిలో ఆ గ్రామ సర్పంచ్ సుశీల బాలయ్యల కుమారుడి వివాహమహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని భీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో వెల్చాల్ గ్రామ కాంగ్రేస్ యువనాయకుడు బొవ్వొల్ల విజయ్ కుమార్ సోదరుడు, బొవ్వొల్ల రాంలమ్మ బందయ్యల కుమారుడు సురేష్ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను స్పీకర్, వికారాబాద్ శాసన సభ్యులు ప్రసాద్ కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, జిల్లా పార్టి ప్రధాన కార్యధర్శి వారాల సిరాజుద్దిన్, సుభాష్ గౌడ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సురెందర్, వెల్‌చాల్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ విజెందర్ రెడ్డి, నాయకులు మధుసుధన్ రెడ్డి, రఘురాంరెడ్డి, రత్నం, నర్సింలు, దామోదర్ సాగర్, సంజీవరెడ్డి, రవిందర్ రెడ్డి, శేఖర్, పెంటయ్య, రుక్మయ్య, పోచయ్య, ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్, నాగయ్య, నరహరి, జగదీష్, రాములు, వేమారెడ్డి వధూవరుల భంధువులు, స్నేహితులు, కుటింబీకులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ శుభకార్యంలో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ కుమార్, తదితరులు.

చేగూరులో టీ పార్కు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

చైతన్య కళాశాల వద్ద ఎన్ఎస్ యు ఐ నాయకులు

పోటీ ప్రపంచంలో కాలంతో పరిగెత్తాలి

నిరుద్యోగ యువత స్వశక్తిపై ఎదగాలి

ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

నందిగామ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని.. ఎదురుచూసి తమ అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకోకూడదని, మారుతున్న పోటీ ప్రపంచంలో యువతీ యువకులు స్వశక్తిపై ఎదగడం కోసం పోటీ పడాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. బుధవారం నందిగామ మండలం చేగూరు మీదుగా కన్హ శాంతి వనం వెళ్లే దారిలో నిర్మించిన టీ పార్కును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ళపల్లి విఠల్, గుండాల శ్రీను, చేగూర్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లు తప్పనిసరిగా ఆపేయాలి

చేవెళ్ల నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ శాంసన్

చేవెళ్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ముందస్తు అడ్మిషన్లను తప్పనిసరిగా ఆపేయాలి.. ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కర్ణాకర్ గౌడ్ గారి ఆదేశాల మేరకు ఈరోజు చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య టెక్నో పాఠశాలను ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య టెక్నో పాఠశాలలో ముందస్తు అడ్మిషన్లను చేస్తున్నట్టు తెలిసింది.. ఈ సందర్భంగా చేవెళ్ల మండల ఎన్ఎస్ఈఐ కమిటీ సభ్యులు వెంటనే స్పందించి ముందస్తు అడ్మిషన్లను ఆపడం జరిగింది. ఈ సందర్భంగా చేవెళ్ల ఎన్ ఎస్ సి ఐ మండల కమిటీ సభ్యుడు ఎండి సమీరుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా ముందస్తు అడ్మిషన్ చేస్తున్నటువంటి చైతన్య టెక్నో పాఠశాల మేనేజ్మెంట్ పై అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలి కోరారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాల యాజమాన్యం జూన్ నెల నుండి అడ్మిషన్లు ప్రారంభించాలి. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా ముందస్తు అడ్మిషన్లు ప్రారంభిస్తే ఎన్ఎస్‌యూఐ కఠిన చర్యలు తీసుకుంటుందని ఎండి సమీయుద్దీన్ అన్నారు మరివు అదేవిదంగా రాబోయే అకాడమిక్ ఇయర్ 202627 లో ప్రతి ఒక్క పాఠశాలలు లో 25 శాంతం ఉచిత విద్య అందించాలి అని అన్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మండలం ఎన్ఎస్ఏ కమిటీ సభ్యులు శ్యామ్, సాయి, రాహుల్, ఎండి జావీద్, అజర్, కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

దేవర్‌ఫస్లావాద్ గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

దౌల్తాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

వేసవి కాలం దృష్ట్యా ప్రయాణికుల, ప్రజల దాహార్తిని తీర్చేందుకు దౌల్తాబాద్ మండలంలోని దేవర్ ఫస్లావాద్ స్థానిక గ్రామ బస్టాండ్ ప్రాంతంలో ఏర్పా టు చేసిన చలివేం ద్రాన్ని గ్రామ సర్పంచ్ కూర రాజు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో బస్టాండ్ వద్ద వేచి ఉండే ప్రయాణికులకు, ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా ఉండేందుకు తన వంతు కృషిగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూర వెంకట్‌రాములు, రవీందర్‌రెడ్డి, తలరి చెన్నప్ప, శివశంకర్, ,గ్రామస్తులు పాల్గొన్నారు.

శంషాబాద్‌లో 9 ఎకరాలు కాపాడిన హైడ్రా

-రూ. 90 కోట్ల విలువైన భూమికి ఫెన్సింగ్

కూల్చివేతల అనంతరం ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

రంగారెడ్డి అర్బన్ ఏప్రిల్ 22, ప్రభాతవార్త : శంషాబాద్ మండలం, గ్రామంలో 9.05 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు బుధవారం కాపాడారు. భూమి విలువ రూ. 90 కోట్లకు పైగా ఉంటుందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. సర్వే నంబర్ 626/2లో మొత్తం 176.05 ఎకరాల ప్రభుత్వ భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం ఉంది. అటవీ అభివృద్ధి సంస్థకు 166 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఇంకా అక్కడ 9.05 ఎకరాల ప్రభుత్వ భూమి మిగిలింది. ఖస్రా పహాణీ(గ్రామ పాత రికార్డుల) ప్రకారం మొత్తం 176.05 ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో నమోదైంది. ఇందులోని 9.05 ఎకరాలను సీఎస్ 14 (నిజాంలకు చెందిన) భూములుగా పేర్కొంటూ కొంతమంది హక్కులు క్లెయిమ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమి అంటూ రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. మొత్తానికి ఈ వివాదం హైకోర్టులో పెండింగ్ ఉంది. తుది తీర్పు వచ్చే వరకూ ఈ భూమి స్వరూపాన్ని మార్చరాదని, అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు స్టే ఇచ్చింది. స్టేటస్ కో ఆర్డర్‌ను పట్టించుకోకుండా.. తజమ్ముల్ మొయినుద్దీన్ ఖాన్ అనే వ్యక్తి ఆ భూమిని చదును చేసి లే ఔట్‌గా మార్చినట్టు రంగారెడ్డి కలెక్టర్‌తో పాటు, శంషాబాద్ మున్సిపల్ అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదులందాయి. క్షేత్ర స్థాయిలో పరిశీలించగా తజమ్ముల్ మొయినుద్దీన్ ఖాన్ 9.05 ఎకరాల భూమిని చదును చేసి.. ప్రీకాస్ట్ గోడల ద్వారా ఆక్రమించినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. భూ ఆక్రమణ చట్టం 1905 ప్రకారం ఆక్రమణలను తొలగించాలని మొయినుద్దీన్‌కు సూచించారు. ఇవేవీ పట్టించుకోకుండా.. అక్కడ కొన్ని ఇంటి స్థలాలు అమ్ముకున్నట్టు కూడా తెలుసుకున్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇదే విషయాన్ని హైడ్రాకు చెబుతూ.. ఆక్రమణలు తొలగించాలని లేఖ రాశారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా ఈ ఆపరేషన్ చేపట్టి 9.05 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించింది. చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో చలివేంద్రం సెంటర్‌ను ప్రారంభించిన మండల తహసీల్దార్ ఎండి గులాం ఇద్రీస్, పాల్గొన్న అధికారులు, సిబ్బంది దృశ్యం

చలివేంద్రం ప్రారంభం

శామీర్‌పేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో చలివేంద్రం కేంద్రాన్ని మండల తహసీల్దార్ ఎండి గులాం ఇద్రీస్ ప్రారంభించారు. బుధవారం మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆఫీస్‌కు వచ్చే ప్రజల కోసం ఆవరణలో చలి వేంద్రం కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు వాహనదారులకు దాహార్తి తీర్చటానికి ఈ చలివేంద్రం దోహదపడుతుందన్నారు. ఎండాకాలంలో ప్రజలకు త్రాగునీరు సౌకర్యం కల్పించటం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కార్యాలయం సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భర్త వేధింపులు తట్టుకోలేక

పురుగుల మందు తాగి భార్య ఆత్మహత్య

-కొడుకు పుట్టిన రోజునే తల్లి మృతి - చెన్నారం గ్రామంలో విషాదం

మృతురాలు జటంగి దేవి ఫైల్ ఫోటో

యాలాల ఏప్రిల్ 22, ప్రభాతవార్త : భర్త వేధింపులు తట్టుకోలేక ఓ మహిళ తనువు చాలించింది. ఆమె చనిపోయిన రోజే తన కొడుకు పుట్టిన రోజు కావడం గమనార్హం. కొడుకు పుట్టిన రోజును పురస్కరించుకొని కొడుకును ఆశీర్వదించిన ఆమె అదే రోజు సాయంత్రం కన్ను మూయడంతో పిల్లల రోదనలు అందరినీ కంటతడి పెట్టించాయి. ఈ విషాదకర సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్నారం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. యాలాల ఎస్.ఐ. విఠల్‌రెడ్డి తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..తాండూరు మండలం వీర్‌శెట్టి పల్లి గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాస్ శోభమ్మల కూతురు దేవి(33)ను 2010లో యాలాల మండలం చెన్నారం గ్రామానికి చెందిన జటంగి హన్మంతుకు ఇచ్చి వివాహం జరిపించారు. కొన్నేళ్ల పాటు వీరి వైవాహిక జీవితం సాఫీగా సాగింది. వీరికి ఇద్దరు పిల్లలు 13 ఏళ్ల అభిలాష్, 10 ఏళ్ల పున్నమిలు ఉన్నారు. అయితే గత కొంతకాలంగా హన్మంతు తాగుడుకు బానిసయ్యాడు. పుట్టింటి నుంచి డబ్బులు తీసుకురావాలని తన భార్యను నిత్యం మానసికంగా శారీరకంగా వేధింపులకు గురి చేసేవాడు. ఇదే విషయమై గ్రామ పెద్దల సమక్షంలో రెండు మూడు సార్లు పంచాయతీ పెట్టి హన్మంతుకు నచ్చ చెప్పడం చేసినా ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదు. డబ్బులు తీసుకు రావాలని రోజు తాగడం భార్యను చిత్ర హింసలకు గురిచేయడం చేస్తూ వస్తున్నాడు. తాగుడుకు బానిస కావడంతో ఆర్థికంగా బాగా అప్పులు అయ్యాయి. అప్పులు తీర్చేందుకు డబ్బులు తీసుకురావాలని తన భార్యను నానా హింసలు పెట్టేవాడు. ఈ క్రమంలో ఈ నెల 13వ తేదీన మరోసారి డబ్బులు తీసుకు రావాలని హన్మంతు తన భార్యను వేధించాడు. డబ్బులు తెస్తావా.... లేక ఛస్తావా...అని భార్యపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడు. భర్త వేధింపులు తట్టుకోలేని దేవి(33) జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉన్న పురుగుల మందు సేవించింది. అనంతరం ఆమె తాను పురుగుల మందు తాగి చనిపోతున్నట్లు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం ఆమెను వెంటనే తాండూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆమెను హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించిన ఆమె చికిత్స పొందుతూ మంగళవారం కన్ను మూసింది. మృతురాలి తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటు ఎస్.ఐ. విఠల్‌రెడ్డి తెలిపారు.

విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

చేవెళ్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : మండలంలోని రేగడిఘనాపూర్ గ్రామంలో డా. పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో డా. పట్నం మహేందర్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్స్ వైద్యులు గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు గ్రామ సర్పంచ్ తిప్పని మాధవి రామ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈదులపల్లి మహేశ్వరి రాములు మరియు గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రామస్తులు

ప్రగతి ప్రణాళిక 99లో భాగంగా ప్రత్యేక పారిశుధ్య పనులు

చేవెళ్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి పట్టణంలోని 14,15,16,18 వార్డులలో పర్యటించి దోమల నివారణ కొరకై పాకింగ్ యంత్రముతో పొగ కొట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 14,15,18 వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, బండారి ఆగి రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్, నాయకులు పాల్గొన్నారు.

టిబి రహిత సమాజమే లక్ష్యం

-డాక్టర్ అమూల్య ప్రియదర్శిని

దౌల్తాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

టిబి రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన టిబి ముక్త్ భారత్ అభియాన్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ అమూల్య ప్రియదర్శిని అన్నారు .బుధవారంరోజు దేవర్ పస్లవాద్, గోకఫస్లావాద్ గ్రామాల్లో ప్రత్యేకంగా ఉచిత చాతి ఎక్సరే క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమూల్య ప్రియదర్శిని మాట్లాడుతూ .మొత్తం 165 మందికి పరీక్షలు నిర్వహించగా, వారిలో 8 మందిని టిబి అనుమానితులుగా గుర్తించడం జరిగిందని ,హైరిస్క్ గ్రామాలను గుర్తించి వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రేపు అనగా గురువారంరోజు మాటూర్ ,దౌల్తాబాద్ గ్రామాల్లో టిబి పరీక్షా శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, సూపర్వైజర్ రఫీ, ఎంఎల్‌హెచ్‌పీ రాహత్ ,మంజుల, శ్రీధర్, ఎఎన్ఎంలు సంగీత, అనిత, మంగమ్మ, ఆశాలు పాల్గొన్నారు.


ఉచిత చాతి ఎక్సరే క్యాంప్‌లో భాగంగా వైద్యాధికారి, సిబ్బంది

తలసీమియా బాధితుల కోసం మెగా రక్తదాన శిబిరం

– ఉచిత వైద్య సేవలు

జవహర్ నగర్, ఏప్రిల్ 21. ప్రభాతవార్త: కాప్రా తాసిల్దార్ కార్యాలయంలో థలసేమియా బాధితుల సహాయార్థం సర్వ్ హ్యూమానిటీ సేవ్ లైన్స్ అనే నినాదంతో ప్రశాంత్ కార్తీ పీపుల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం మరియు ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సుప్రజ హాస్పిటల్స్ ధన్యారి హాస్పిటల్ సౌజన్యంతో జరిగింది.

ఈ శిబిరంలో రక్తదానం చేయడంతో పాటు ప్రజలకు ఉచితంగా ఈసీజీ, బీపీ చెకప్, టుడి ఎకో టెస్ట్ వంటి పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ముఖ్య అతిథిగా హాజరై, రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. కాప్రా మండల తహసీల్దార్ బైరెడ్డి రాజేష్, జవహర్ నగర్ ఎస్ఓటిసిఐ జానయ్య, రమేష్ యాదవ్ తదితరులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు.

ఫౌండేషన్ సభ్యులు సర్వాణి, దుర్గాప్రసాద్, నరేష్ రెడ్డి, మధు గౌడ్, అనిల్, నారాయణ, అవినాష్, చందు, కిరణ్, వంశీ, విగ్నేష్ మరియు స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. ప్రజలు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడగలరని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కుల్కచర్ల, ఏప్రిల్, 22 ప్రభాతవార్త: ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైప భోజనంతో పాటు అన్ని సౌకర్యాలు అందజేస్తుందని సర్పంచ్ రవిందర్ నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చెరువు ముందలి తాండ(ఎ)గ్రామ పంచాయతీ తాండ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంవిద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అంగన్వాడి టీచర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సర్పంచ్

ఘట్‌కేసర్ విద్యుత్ ఏఇగా పవన్‌చంద్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం సహాయ ఇంజనీర్‌గా పవన్‌చంద్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ 17 నెలల పాటు ఏఈగా పనిచేసిన యశ్వంత్‌కుమార్ సిఎండి కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. విద్యుత్‌శాఖలో సోలార్ ఎనర్జీ విభాగం నుంచి పవన్‌చంద్ ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం ఏఈగా బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి ఏడిఈ విజయ్‌కుమార్‌రెడ్డిని కలిసి సిబ్బందితో సమావేశమై కరెంట్ సరఫరా నిర్వహణ, బిల్లుల వసూలుపై చర్చించారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ కుమ్మరిబస్తీలో నెలకొన్న విద్యుత్ సమస్యను అధికారులు పరిష్కరించాలని స్థానికులు కుక్కనూరి రాజశేఖర్, ఆగమయ్య, ప్రకాష్, సాయికిరణ్, రవీంద్ర, సురేశ్ తదితరులు కోరారు. సింగిల్‌ఫేజ్ లైను కారణంగా లోఓల్టేజీ సమస్య ఏర్పడి విద్యుత్ ఉపకరణాలు పనిచేయడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అసలే వేసవి ఉక్కపోత, దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కరెంట్ లోఓల్టేజీతో ఫ్యాన్లు, కూలర్లు సరిగా పనిచేయడం లేదని వారు వాపోయారు. కాలనీల్లో విద్యుత్ సమస్యలపై ఈనెల 9వ తేదీన ఘట్‌కేసర్ ఏడిఈకి వినతిపత్రం అందజేసి కరెంట్ సరఫరా మెరుగుపరచాలని కోరినట్లు తెలిపారు. త్రిపేజ్ లైను వేసి సమస్య తీర్చుతామని అధికారులు, సిబ్బంది హామీ ఇచ్చినా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తమ కాలనీల్లో లోఓల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

మహిళాబిల్లుపై బిజెపికి చిత్తశుద్ధి లేదు: రవి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మహిళా రిజర్వేషన్ బిల్లుకు మతోన్మాద బిజెపినే వ్యతిరేకమని సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి కొమటి రవి అన్నారు. ఘట్‌కేసర్‌లోని మండల సీపీఎం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జరిగింది. సీపీఎం సీనియర్ నాయకులు చింతల యాదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొమటి రవి మాట్లాడుతూ 2023లోనే పార్లమెంట్‌లో ఆమోదించిన మహిళాబిల్లును అమలు చేయకుండా బిజెపి ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని ఆయన విమర్శించారు.

మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగింపు చేస్తే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నోరు మెదపలేదని, కాలు కదపలేదని, బిజెపి పాలిత ఉత్తర్‌ప్రదేశ్‌లోని హత్రాస్‌లో దళిత యువతిని నలుగురు గ్యాంగ్ రేప్‌కు పాల్పడితే కనీసం శవాన్ని కూడా ఆమె కుటుంబానికి అందించని బిజెపి పాలకులు ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లుతో మోసం చేయాలని చూస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. సిపిఎం మండల కార్యదర్శి నార్కట్‌పల్లి సబిత మాట్లాడుతూ ప్రజాసమస్యలపై సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందని, డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లలో ఉన్న షాపులకు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టి స్థానికంగా నివసిస్తున్న వారి ఉపాధిని దెబ్బతీసే కాంగ్రెస్ విధానాలను తిప్పికొట్టాలని ఆమె పేర్కొన్నారు. ఈసమావేశంలో మండల కమిటీ సభ్యులు కడమంచి యాదగిరి, కె.అలివేలు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న సిఇఒ కృష్ణారెడ్డి

మండలాన్ని సందర్శించిన సిఇఒ

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 22,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలాన్ని బుధవారం జెడ్పి సిఇఒ కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని ఇంద్రానగర్ గ్రామంలో పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పర్యవేక్షించారు. అక్కడ నర్సరీని పరిశీలించారు. అలాగే మండల కేంద్రంలో నూతనంగ నిర్మిస్తున్న ఎంపిడిఒ భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని అర్హులందరికి అందేవిధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పూర్తిస్థాయిలో అమలు చేయాలని సూచించారు. గ్రామాలలో నెలకొనిఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని పెర్కొన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రవీణ్‌కుమార్, ఈసి లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు శ్వేత చంద్రబాబుగౌడ్, చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

దేశ ప్రధాని పట్ల కాంగ్రెస్ నేత చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న పోచారం డివిజన్ బిజెపి నాయకులు.

అన్నోజిగూడలో బిజెపి ఆధ్వర్యంలో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 22, ప్రభాత వార్త: ఇటీవల ప్రధాని నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పోచారం డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే దిష్టిబొమ్మను అన్నోజిగూడలో బుధవారం దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ దేశ ప్రధాని పట్ల కాంగ్రెస్ నేత అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. ఏమాత్రం అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు దేశ ప్రధానిపై మాట్లాడటం వారికి తగదని అన్నారు. బిజెపి చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆపార్టీ జాతీయ నాయకుడు నానావత్ బిక్కునాథ్ నాయక్, డివిజన్ పార్టీ నాయకులు సురేశ్ నాయక్, కోన మల్లేశ్, శివ నాయక్, డిటీ. నాయక్, రేతి వెంకటేశ్, పల్లె బిక్షపతి, గిరి వంశీకుమార్, నూతన్ మిశ్రా, రాణి, బాలు తదితరులు పాల్గొన్నారు.

అనురాగ్ యూనివర్శిటీలో కోడ్‌స్పింట్ 2026 పోటీల నిర్వహణ

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 22, ప్రభాత వార్త: పోచారం డివిజన్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో కృత్రిమ మేధస్సు ఎఐ విభాగానికి చెందిన కోడింగ్ క్లబ్ ఆధ్వర్యంలో కోడ్‌స్పింట్ 2026 అనే ఇంట్రా కాలేజ్ కోడింగ్ పోటీలను నిర్వహించారు. హ్యాకర్‌ర్యాంక్ సహకారంతో ఫస్టియర్ విద్యార్థులకు మాత్రమే నిర్వహించినట్లు కృత్రిమ మేధస్సు హెడ్ ఏ. మల్లిఖార్జున రెడ్డి తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ప్రోగ్రామింగ్‌లో మౌళిక నైపుణ్యాలను బలోపేతం చేయడం, తార్కిక ఆలోచన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ విద్యలో తొలి దశ నుంచే బలమైన ప్రోగ్రామింగ్ పునాదులు అవసరమని అన్నారు. హ్యాకర్‌ర్యాంక్ మంటి పోటీ కోడింగ్ వేదికలు విద్యార్థులలో సమస్య పరిష్కర నైపుణ్యాలు, విశ్లేషణాత్మక ఆలోచన, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ పోటీలో 163 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ పద్మిని, స్టూడెంట్ కోఆర్డినేటర్ వివేక్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదు సవరణలో బిఎల్ ఓల పాత్ర కీలకం

తహసిల్దార్ జయశ్రీ

కడ్తాల్ ఏప్రిల్ 22, ప్రభత వార్త : ఓటర్ నమోదు, సవరణ ప్రక్రియలో బిఎల్ఓల పాత్ర కీలకమని, ఓటర్ల సవరణల కోసం ఇంటింటికీ వెళ్లి పకడ్బందీగా పని చేయాలని, డోర్ టు డోర్ తిరిగి ఓటర్ మ్యాపింగ్ 100శాతం పూర్తి చేయాలని తాసిల్దార్ జయశ్రీ, బిఎల్ ఓలకు సూచిం చారు. కడ్తాల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ లిస్ట్‌పై బిఎల్ఓలకు ట్రైనింగ్ ఇచ్చారు. ఓటర్ జాబితాలో తప్పులను సరిదిద్దేందుకు, డూప్లికేట్ ఓట్లను తొలగించేందుకు ఈ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు బిఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులు అందరినీ బడిలో చేర్పించాలి

-నిర్దావెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్

కేశంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ప్రతి చిన్నారులను బడిలో చేర్పించాలని, విద్య ద్వారానే ప్రతి ఒక్కరికీ బంగారం లాంటి భవిష్యత్తు ఉంటుందని నిర్దావెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామ పరిధిలో గల శ్యామ్‌రావు తండాలో బడిబాట కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని విద్యార్థుల చేరికలను పెంచడం, ప్రతి చిన్నారిని పాఠశాలకు వెళ్లేలా చేయడం చిన్నారులను పాఠశాలలో చేర్పించడం మన అందరి బాధ్యత అని అన్నారు. అనంతరం గ్రామంలో వీధుల గుండా తిరుగుతూ ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, బిలి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యయులు గీతా, నిర్మల, విజయ్ , అంగన్వాడీ టీచర్స్, వనిజ , సులోచన , జయమని ఆశా వర్కర్లు, కర్ణమ్మ ,వార్డ్ మెంబర్లు, సీలివేరు చంద్రయ్య, రమేష్ నాయక్ , వెంకటమ్మ మల్లయ్య, యువజన సంఘ సభ్యులు ముత్యాలు, కాజా పాషా, బద్దు నాయక్, నందు నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నిర్దవెల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్,ఉపాధ్యాయులు

ఉపాధి హమీ పనులను పరిశీలించిన సర్పంచ్

కొడంగల్,ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధిహమీ పనులను గ్రామసర్పంచ్ కన్నం రాధశ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు.గ్రామ సమీపంలోని ర్యాలపేట చెరువు కట్ట తూము దగ్గర ఉన్న చెట్ల పొదలను చదును చేయడం,తూము వెంట కాలువ పనులు కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో బుధవారం గ్రామ ఫీల్డ్ అసిస్టేంట్ శ్రీశైలం సమక్షంలో సర్పంచ్ రాధశ్రీనివాస్‌రెడ్డి పనులను పరిశీలించారు .కూలీలకు ఎండ నుంచి ఉపశమనం పొందడానికి గ్లూకోజ్ ప్యాకెట్‌లను ఆశ వర్కర్ సుజాత కూలీలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్: బెస్త శివమ్మ,వార్డు సభ్యులు,మాజీ గ్రామ అధ్యక్షులు,గ్రామ సీనియర్ నాయకులు,గ్రామస్తులు ,మహిళలు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ రాధశ్రీనివాస్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు కు ధీటుగా

పూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతోపాటు,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం గర్వించదగ్గ విషయమని సర్పంచ్ వీరేష్ పేర్కొన్నారు.మంగళవారం రాత్రి పూడూరు మండలం పరిధిలోని జిల్లా పరిషత్తు పాఠశాల ఆవరణలో ప్రాథమిక,జిల్లా పరిషత్తు పాఠశాలల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో భాగంగా కంకల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపడం సంతోషదాయకమన్నారు.

పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని హామీఇచ్చారు. మండల విద్యాధికారి సాయిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలల్లో మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన కొనసాగుతుందని వివరించారు.వచ్చే జూన్‌మాసంలో పాఠశాలల పున: ప్రారంభం మొదటి దశలోనే బడిబాటలో భాగంగా ఇంటిం టికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించేందుకు కృషి చేస్తామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం,10తరగతి విద్యార్థులకు ఎడ్యూకేషన్‌కిట్లు వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.పాఠశాల ప్రధానో పాధ్యాయులు పుష్ప మాట్లాడుతూ పాఠశాలలో ప్రణాళికా బద్ధంగా విద్యాబోధనచేస్తూ,ప్రతి విద్యార్థిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంవల్లనే గతంలో 10వతరగతిలో మంచి ఫలితాలు సాధించామని వివరించారు.

ఈ సందర్భంగా ప్రాథమిక,ఉన్నత పాఠశాలల విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూడముచ్చట గా సాగాయి.కార్యక్రమాలకు హాజరైన అతిధులను మెమెంటో ,శాలువాలతో సన్మానించిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎం రవీందర్,మండల బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఎన్ నర్సింలు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ లక్ష్మణ్,ఉపాధ్యాయులు చిన్నికృష్ణ,ఈశ్వర్‌రావు, ప్రాథమిక,జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల ఉ పాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

కడ్తాల్,ఏప్రిల్ 22, ప్రభాతవార్త :

అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ సభలో సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు మరియు స్కిట్స్ గ్రామస్తులను, తల్లిదండ్రులను విశేషంగా అలరించాయి.

"గ్రామ అభివృద్ధికి మరియు విద్యార్థుల భవిష్యత్తుకు పెద్దపీట వేస్తున్నాం. ఎమ్మెల్యే గారి సహకారంతో గ్రామంలో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. సర్పంచ్ హామీనిచ్చారు. కార్యక్రమాల్లో ఎమ్‌ఈ ఓ నిర్మల, ప్రధానోపాధ్యాయులు రాజు, ఎఈ పరమేశ్, ఉప సర్పంచ్ పుట్టి లక్షి మ్మ యాదయ్య, వార్డు సభ్యులు మధు, జంగాయ్య, రాములు, శ్రీను పాల్గొన్నారు. అలాగే నాయకులు సుమన్, రమేష్ నాయక్, శ్రీనివాస్, కృష్ణమాచారి మరియు సిబ్బంది పరమేష్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగంతో భవిష్యత్తు ఛిద్రం

మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, నేతలు

కుల్కచర్ల,ఏప్రిల్22 ,ప్రభాతవార్త: మాదక ద్రవ్యాల వినియోగంతో భవిష్యత్తు ఛిద్రమవుతుందని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు.శుక్రవారం మండల బండ వెల్కిచర్ల,గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ మడుగు శ్రీనివాస్, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోమాదక ద్రవ్యాలపై అవగాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..సమాజంలో గౌరవ మర్యాదలు కలిగి ఉండేలా విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అవలర్చుకోవాలన్నారు. డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టేందుకు విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ నడుంబిగించాలన్నారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతూ పెద్ద సంఖ్యలో కేసులు నామోదు చేస్తున్నామన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు ఆంజనేయులు, చైల్డ్‌ప్రొటెక్షన్ ఆఫిసర్,చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ రాజు నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, ఉప సర్పంచ్ గోవర్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల కష్టాలు తీర్చాలి

యువ నాయకుడు కళ్ళు మహేష్ గౌడ్ డిమాండ్

ధారూర్, ఏప్రిల్ 22, ప్రభాత వార్త: ఉపాధి హామీ పథకం అమలులో క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిరక్ష ్యంపై ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన యువ నాయకుడు కళ్ళు మహేష్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఉపాధి కూలీల సమస్యలపై మాట్లాడుతూ, పేద కూలీల శ్రమను ప్రభుత్వం అగౌరవపరుస్తోందని విమర్శించారు. నిరుపేదలు ఎండనక వాననక కష్టపడి పని చేస్తున్నా, చేసిన పనికి వేతనాలు సకాలంలో అందకపోవడం వల్ల కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, వారి కుటుంబాలు గడవడమే కష్టంగా మారిందని మండిపడ్డారు. ముఖ్యంగా పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించకపోవడంపై ఆయన ధ్వజమెత్తారు. కూలీలకు తాగడానికి మంచినీరు, విశ్రాంతి కోసం నీడ వంటి సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టం ప్రకారం ఏడాదికి కనీసం 100 రోజుల పని కల్పించాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని, దీనివల్ల కూలీలు పని దినాల కొరతను ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, కానీ దానికి అనుగుణంగా ఉపాధి వేతనాలు పెరగకపోవడం వల్ల కూలీలకు ఇస్తున్న అరకొర వేతనం ఏమాత్రం సరిపోవడం లేదని మహేష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. తక్షణమే పెండింగ్ వేతనాలను విడుదల చేయడంతో పాటు, పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాన్ని సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూలీల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా మహేష్ గౌడ్ హెచ్చరించారు.

మండల ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డుల పంపిణీ

ధారూర్, ఏప్రిల్ 22, ప్రభాత వార్త: ధారూర్ మండల విద్యాధికారి సమక్షంలో వికారాబాద్‌కు చెందిన మల్లికార్జున బుక్ స్టాల్ సహకారంతో మండలంలోని 160 మంది ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున బుక్ స్టాల్ నిర్వాహకులైన దివ్య, నాగేశ్వర్ రెడ్డి దంపతులను మండల శాఖ తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. చెన్నయ్య మాట్లాడుతూ,ఉపాధ్యాయుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమంతో ముందుకు రావడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా మండల విద్యాశాఖకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఉపాధ్యాయులకు ఐడి కార్డులు పంపిణీ చేయడం మంచి ఆలోచన అని, ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలకు తమ మండల శాఖ నుంచి పూర్తి ప్రోత్సాహం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కె. మాణిక్యం, రాష్ట్ర కార్యదర్శి బి. శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, వెంకట్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, శివశంకర్, మండల అసోసియేట్ అధ్యక్షులు బి. శ్రీనివాస్, కార్యదర్శి బుచ్చయ్య, కార్యవర్గ సభ్యుడు నిజమోద్దీన్, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, వెంకటేష్, దయాకర్ రెడ్డి, యాదయ్య, సునీత, వనిత, శ్రీలత, విజయలక్ష్మి, గోపాల్, సి.ఆర్.పి రవి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డును అందజేస్తున్న మండల విద్యాధికారి చెన్నయ్య

అంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కొడంగల్,ఏప్రిల్ 22, ప్రభాతవార్త :



ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు

మండల పరిధిలోని అంజనేయస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజనేయస్వామి విగ్రహవిష్కరణ చేపట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా గ్రామస్తులు తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి అభిషేకం,పల్లకిసేవ,హోమం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమానికి కొడంగల్ మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్,మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త తదితరులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.బసిరెడ్డిపల్లి చెందిన కృష్ణానంద స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు హిందూ ధర్మం ప్రాముఖ్యతపై గ్రామస్తులకు వివరించారు.అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనితవకీరప్ప,మాజీ ఉపసర్పంచ్ ప్రహ్లాద్‌రెడ్డి.ఉపసర్పంచ్ అంజిలప్ప, గ్రామస్తులు దీపక్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రాములు,నర్సిములు, రవి,వెంకటయ్య,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు

ఖర్గే దిష్టిబొమ్మ దహనం

మేడ్చల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో మేడ్చల్ అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసన వ్యక్తం చేసి ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా శైలజ, పలువురు నాయకులు మాట్లాడుతూ , కాంగ్రెస్ పార్టీ జాతీయఅధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచితమని తీవ్రంగా విమర్శించారు. దేశ ప్రధానిని ఒక టెర్రరిస్టు అని అవమానించడం దేశానికి అవమానకరమని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవంతో చూస్తున్న నేటి తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. దీనిపై ప్రతి భారత పౌరుడు స్పందించాల్సిన అవసరం ఉందని, అనుచిత వాఖ్యలు చేసిన ఖర్గేను వెంటనే కాంగ్రెస్ అధిష్టానం పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పాతూరి ప్రభాకర్ రెడ్డి, నాయకులు రామన్నగారి శ్రీనివాస్ గౌడ్, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, ఉపాధ్యక్షులు మైసరి రాజు, సర్వేశ్వర్ రెడ్డి, కార్యదర్శి బండి విష్ణు మూర్తి, సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్తా, నాయకులు రాఘవరెడ్డి, వంశీధర్ రెడ్డి,మహేష్, చీర్ల సత్యనారాయణ, నాగరాజు, పద్మ, శ్రీపాల్ రెడ్డి, రతన్ రాథోడ్, సందీప్ రెడ్డి, నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో మరమ్మతులు చేయించా!

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి

కొందుర్గు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: పాఠశాల శిథిలావస్థకు చేరడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పాఠశాలను అన్ని విధాలుగా సేవా దృక్పథంతోని మరమ్మతులు చేయించాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు. బుధవారము స్థానిక బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాలను గత సంవత్సరకాలంగా ఎంతో శ్రద్ధతో పాంశాలను మరమ్మతు చేయించినందుకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎ.కృష్ణారెడ్డిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వానలు కురుస్తున్న, పెచ్చులు పడుతున్న పాఠశాలలో పాఠాలు చెప్పలేమని, ఇంకా మౌలిక సదుపాయాలు లేవని ఉపాధ్యాయ బృందము తన దృష్టికి తేవడంతో విషయాన్ని శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకెళ్ళగా వారు వెంటనే స్పందించి డిఎంఎఫ్ఐ, అమ్మ ఆదర్శ పాఠశాల పథకాల ద్వారా సుమారు పది లక్షల రూపాయలను మంజూరు చేశారని, దాంతో నేను పాఠశాలకు సేవ చేయాలనే దృక్పథంతోని నిధులు రాకున్నా పనులు పూర్తిచేసి పాంశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించానని ఆయన అన్నారు. ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల తరపున ఆయన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం కృష్ణారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, దళితవాడ పాఠశాల హెడ్మాస్టర్ ఆంజనేయులు, దేవాదాయ చైర్మన్ చేవెళ్ల కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి సురేఖ, వార్డ్ మెంబర్లు తంగళ్ళపల్లి నవీన్, దుర్గని శీను, సామాజిక కార్యకర్తలు సుధాకర్ గౌడ్, కేకే కృష్ణ, వివిధ పార్టీల నాయకులు బోరిగా నరేందర్, ఏ. మానయ్య, బోయ నర్సింలు, జిబి కృష్ణయ్య, కుమ్మరి గణేష్ తోపాటు ఉప్ప విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జడ్పి సిఇఒను సన్మానించిన రాజు

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 22,(ప్రభాతవార్త): రంగారెడ్డి జిల్లా పరషత్ సిఇఒ కృష్ణారెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలి వేంద్రంపల్లి రాజు శాలువాతో సన్మానించారు. బుధవారం సిఇఒ మండలానికి వచ్చిన సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఆయన సిఇఒను కలిసి సన్మానించారు. మండల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రవీణ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

జడ్పి సిఇఒను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు

ఉపాధిహమీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ శ్రీనివాస్ నాయక్

కుల్కచర్ల,ఏప్రిల్,22. ప్రభాతవార్త: పలసల నివారణకు ఉపాధి హమీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని లాల్‌సింగ్ తాండ గ్రామ పంచాయతీలో ఉపాధిహమీ పనులను ప్రారంభించారు .అనంతరం సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ ఉపాధి కూలీలాకు నీడ ఏర్పాటు చేసి ఎండలు ఎకువ ఉండడంతో ప్రజలకు మంచినీరు. మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఉపాధిహమీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎండల పెరిగిపోవడంతో రైతులు ఉదయం సమయంలోనే పనులు పూర్తి చేసుకోని ఇంటికి చేరుకోవాలని సూచించారు.పని ప్రదేశాల్లో తాగునీరు తప్పకుండా తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శారద,ఆశ వర్కర్ ఆంజమ్మ, వార్డు సభ్యులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఎఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న సర్పంచ్